


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 16 సెప్టెంబర్ 2025 పేజీలు 07


## కమ్యూనిటీ భవనాల అభివృద్ధికి చర్యలు

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల,సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని సున్నం బట్టి వాడలో గల కమ్యూనిటీ హాల్ పని విస్తరణ, నిర్మాణ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పంచాయతీరాజ్ ఈ.ఈ. రామ్ మోహన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం కమ్యూనిటీ హాల్ పని విస్తరణ, నిర్మాణం (2వ అంతస్తు) చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందు కొరకు ఎం.పి. లాడ్స్ 2024- 25 నిధుల క్రింద



50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ అంతస్తు నిర్మాణ పనులను పూర్తి చేసి జనవరి 1వ తేదీ నాటికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను
## త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన చాపిడి మీరాబాయి తనకు జారీ చేసిన పెన్షన్ పుస్తకంలో ఆధార్ నంబర్ సరి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం దస్నాపూర్ గ్రామానికి చెందిన హెవీరే లక్ష్మి బాయ్ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూర్ మండలం సనుగుపల్లి చెందిన దేవి కమల తన భర్త చనిపోయాడని, తనకు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన కనక లక్ష్మి తాము ఉపాధి పనులు చేశామని, సంబంధించిన కూలి డబ్బులు ఇప్పించాలని



కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండల కేంద్రానికి చెందిన సునీతా చౌదరి ఎస్. సి. వసతి గృహంలో వంటమనిషిగా పనిచేశానని, తనను ఉద్యోగంలోని తొలగించారని, తిరిగి తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. (మిగితా..2లో )

### ప్రతి గ్రామం - ప్రతి పంచాయతి - ప్రతి పట్టణం స్వచ్ఛతలో ఆదర్శంగా నిలవాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి గ్రామం - ప్రతి పంచాయతి - ప్రతి పట్టణం స్వచ్ఛతలో ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఐ.డి.ఓ.సి కార్యాలయంలో జిల్లా




గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్న స్వచ్ఛత హీ సేవ - 2025 కార్యక్రమాలపై రూపొందించిన గోడ పత్రికను సోమవారం ఆవిష్కరించి మాట్లాడుతూ స్వచ్ఛతతో పల్లెలు మెరవాలని కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని తెలిపారు. స్వచ్ఛోత్సవ్ థీమ్‌తో ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో జరగనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.

మిగితా..2లో

## చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల ప్రతినిధి,,సూర్య మేజర్ న్యూస్ :**

చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల రాష్ట్ర సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య లతో కలిసి జిల్లా అధికారులు, చెన్నూరు నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ సాగులో భాగంగా




యూరియా పంపిణీ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, పట్టాదారులు, కౌలుదారులను గుర్తించి ప్రణాళిక ప్రకారం యూరియా అందించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైనంత యూరియా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, యూరియా పక్కదారి పట్టకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగి జరిగిన పంట నష్టం సంబంధిత రైతులకు పరిహారం అందించేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ భాగంగా చెన్నూరు నియోజకవర్గానికి 1 వేయి 179 యూనిట్ల వ్యవసాయ పనిముట్లు కేటాయించడం జరిగిందని,వీటి వినియోగం ద్వారా రైతులకు వ్యవసాయ సాగు సులభతరం అవుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సీజన్ మొత్తానికి పంట సాగుకు అవసరమైన యూరియా అందిస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని కలుపుతూ రహదారులు, అంతర్గత సి. సి. రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు పొందాలని, అనుమతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా ఆరోగ్య, మున్సిపల్ శాఖల ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి నీటి సరఫరా చర్యలు చేపట్టాలని తెలిపారు. ( మిగితా...2లో )

## ఇచ్చిన హామీలు నెరవేర్చాలి లేదా గద్దె దించుతామం

**తలమడుగు,సెప్టెంబర్ 15 సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం చిత్తశుద్ధితో హామీ ఇచ్చిన వాటిని వెంటనే అమలు పరచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గొంటిముక్కుల ప్రేమేందర్ అన్నారు. విహెచ్పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తలమడుగు మండల కేంద్రంలోని మండల ఎంఆర్పిఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట పింఛన్దారులైన వృద్ధులు దివ్యాంగులు ఒంటరి మహిళలు ధర్నాను నిర్వహించి అనంతరం తలమడుగు తహసిల్దార్ రాజ్ మోహన్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్ గొంటిముక్కుల గోపి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు ఒంటరి మహిళలకు రూ. 4000, దివ్యాంగులకు రూ. 6000 పెంచుతామని చెప్పిన నాయకులు ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడుస్తున్న చేయకపోవడం పై పింఛన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత వస్తున్నటువంటి పెన్షన్ మాకు సరిపోవడంలేదని పౌష్టిక ఆహారం తినడం లేదని దానివల్ల అనారోగ్యం పాలవుతున్నామని అన్నారు. మాకు తోడుగా ఎమ్మార్పీఎస్ ఉంటుందని ప్రభుత్వం ఇప్పటికన్నా ఇచ్చిన హామీలను నిరవేర్చాలని లేని ఎడల వచ్చే స్థానిక సంస్థలలో మీ పార్టీకి ఒక్క ఓటుకూడా పడదని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు ప్రసాద్, సత్యనారాయణ ,ఆడేళ్ళ, గంగన్న ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమేందర్ ,నర్సింగ్, ప్రసాద్, రూపేష్ ,సందీప్, రాజు, ఉపేందర్ వృద్ధులు పింఛన్ దారులు తదితరులున్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ ,సూర్య మేజర్ న్యూస్: ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా 105 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా 105 దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పై దరఖాస్తుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి..**

గడచరోలికి చెందిన పిడుగు సత్తయ్య తన తండ్రి పేరున గల భూమిని తన పేరిట మార్చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తక్కల్లపల్లి గ్రామానికి చెందిన బంక పోషం తన పట్టా పాసుపుస్తకం పోయిందని కొత్త పాసుపుస్తకం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూర్ మండలం సలుగుపల్లి గ్రామానికి చెందిన




కమలాబాయి తన భర్త అనారోగ్యంతో మృతి చెందాడని, జీవనోపాధికై ఏదైనా ఆశ్రమంలో పొరుగు సేవ పద్ధతిలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో సూపర్ పాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిపేలా చూడాలని ఎంపీ కి సీపీఐ నాయకుల వినతి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి రైల్వే స్టేషన్ లో కొత్తగా పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్ల కు రైల్వే శాఖ హోల్టింగ్ ఇచ్చేలా కృషి చేయాలని కోరుతూ పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీ కృష్ణకు సోమవారం సీపీఐ నాయకులు వినతి పత్రం



అందజేశారు. సీ పీ ఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ మాట్లాడారు. బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ద్వారా రోజు వారిగా ప్రత్యక్షంగా టికెట్ల కొనుగోలు ద్వారా, టికెట్ల రిజర్వేషన్ ల ద్వారా లక్షల రూపాయలు పరోక్షంగా వ్యాగన్ కేర్ సెంటర్, ఆర్వో హెచ్ డిపో, సిక్ లైన్ షెడ్‌ల ద్వారారోజు వారిగా కోట్ల రూపాయల ఆదాయం రైల్వే శాఖకు వస్తుందని ఆమె ఎంపీ కి వివరించారు. దక్షిణ మధ్య రైల్వే శాఖ లో ప్రధాన మైన రైల్వే స్టేషన్‌గా, సింగరేణి కోల్ బెల్ట్ లో బొగ్గు గనుల పారిశ్రామిక పట్టణంగా రాష్ట్రంలో బెల్లంపల్లికి గొప్ప పేరు ఉందని ఆమె ఎంపీకి వివరించారు. ఈ రైల్వే స్టేషన్‌లో వందేభారత్, నవజీవన్, ఏపీ ఎక్స్ ప్రెస్, కేరళ, గరీబ్ రథ్, ఓక పూరి, జీటీ ఎక్స్ ప్రెస్ హైదరాబాద్ నాగపూర్ సూపర్ పాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు అపేలా మీరు చర్యలు తీసుకోవాలని ఆమె ఎంపీ ని కోరారు. బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో గూడ్స్ గార్డ్ సెక్షన్ లో డ్రైవర్లకు రన్నింగ్ రూముల్లో బెడ్ల సంఖ్యను అదనంగా పెంచాలి. మూడవ ఫ్లాట్ ఫారం విస్తరణను పొడిగించాలని, రెండవ ప్లాట్ ఫారం వైపుకు ప్రయాణీకులు వెళ్లేందుకు ఫుట్ ఓ వర్ బ్రిడ్జి నిర్మించాలి. బెల్లంపల్లి నుంచి మాణి ఘడ్ వరకు ఇటు మంచిర్యాల వరకు రైల్వే శాఖలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు బెల్లంపల్లిలో ఉన్న రైల్వే ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా ఆస్పత్రిగా అభివృద్ధి చేసేలా రైల్వే జీఎం తో కేంద్ర రైల్వే మంత్రికి ఈ సమస్యలు తీసుకు వెళ్ళి పరిష్కరించాలని, రైల్వే ఆసుపత్రిలో వైద్య నిపుణులను నియమించి బ్లడ్ టెస్ట్ డయాగ్నొస్టిక్ ల్యాబ్, ఎక్స్ రే, ఈ సీ జీ లను ఏర్పాటు చేయించాలని ఎంపీ ని కోరారు. ఇందుకు స్పందించిన ఎంపీ సమస్యలను రైల్వే జీ ఎం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరిస్తానని ఎంపీ పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీ పీ ఐ నాయకులు.

## మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 15, సూర్య మేజర్**

మండలలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో (ఈ కె పేడ్ మాకే నామ్) అమ్మ పేరు మీద మొక్క నాటాలి కార్యక్రమంలో భాగంగా మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. విద్యార్థుల తల్లులను ఆహ్వానించి వారి చేత మొక్కలు నాటేలా చేయాలని అధికారులను సూచించారు మొక్కలు నాటి ఫోటోలు తప్పనిసరిగా పోర్టల్లో అప్లోడ్ చేయాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు జారీ చేశామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాజ్, ఎస్ఐ నరేష్, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



### ప్రతి గ్రామం - ప్రతి పంచాయతి - ప్రతి పట్టణం స్వచ్ఛతలో

## ఆదర్శంగా నిలవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీతరువాయి...**

ఈ 15 రోజుల్లో గ్రామాలు, మున్సిపాలిటీలో నిర్వహించాల్సి ఉంటుందని, అందులో ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శు భ్రపరచడం, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించడం, వేస్ట్ నుండి ఆర్ట్ క్రియేట్ చేయడం, ఫుడ్ స్ట్రీట్ లను క్లీన్ చేయడం, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఇట్టి మహోన్నత కార్యక్రమంలో అన్ని శాఖలు భాగస్వామ్యంతో వివిధరకాల కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని వివరించారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఇట్టి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పరిశుభ్రతను తమ వ్యక్తిగత, సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గారు, డి. ఎల్. పి. ఓ ఒమర్ హుస్సైన్ ఎస్బిఎం జిల్లా కో ఆర్డినేటర్లు ఫణి కుమార్ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

మంచిర్యాల బ్యూరో,సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :

ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజ్యసభ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ కాలనీవాసులు తమ ప్రాంతంలో దాదాపు 200 పైన ఇండ్లకు సంబంధించి రాకపోకలు జరిగే చెరువు కట్ట రోడ్డును కొందరు ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకొని, రోడ్డును పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కాలనీవాసులు తమ కాలనీకి నల్లా నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ కొత్తూరు పల్లె గ్రామానికి చెందిన కురిసెంగ శ్రీనివాస్ తన దరఖాస్తులో మండలంలోని దేవుని గూడా గ్రామపంచాయతీ నుండి కొందరు తప్పుడు డిపెండెంట్ సర్టిఫికెట్లు పొందారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అట్టి ధృవపత్రాలను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన సోయం మధుమిత తాను ఇంటర్ పూర్తి చేసి డ్రాయింగ్ టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్నానని, లక్షెట్టిపేట గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామం బెస్తవాడకు చెందిన బోరే వెంకటేష్ తమ ప్రాంతంలో ఇళ్లలోకి మురుగునీరు, వర్షపు నీరు చేరడంతో పాటు రోడ్లపై నిలవడంతో ఇబ్బందులు పడుతున్నామని, మురుగు కాలువలపై అక్రమ కట్టడాలు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై

## ప్రత్యేక దృష్టి సారించాలి

### - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మొదటి పేజీ తరువాయి...**

నియోజకవర్గానికి మంజూరైన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, వైకుంఠదామాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పనులు పూర్తయ్యాయని, ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టాలని, ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. దోమల వృద్ధిని నిరోధించడంలో భాగంగా ఆయిల్ బాల్స్, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.

అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రైతులకు పనిముట్లను అందజేశారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన- వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల క్రింద రాయితీతో వ్యవసాయ పరికరాలు 75 శాతం వాటర్ షెడ్ రాయితీ, 25 శాతం లబ్ధిదారుని వాటా కింద అందించడం జరిగిందని తెలిపారు. జైపూర్ మండలంలోని 6 గ్రామాలకు మొదటి దశలో 597 పరికరాలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆరోగ్య మహిళ - శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. సామాజిక, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా శిబిరాలలో పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 13 రోజుల పాటు 91 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


### ప్రపంచ వెదురు దినోత్సవానికి

## మహేంద్రులంతా హాజరు కావాలి

### - నర్సింగరావు

**జన్నారం, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

ఈనెల 18న నిర్వహించనున్న ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహేంద్రలు హాజరై విజయవంతం చేయాలని మండల మహేంద్ర సంఘం అధ్యక్షులు ఎమ్మార్ నరసింహారావు కోరారు. సోమవారం జన్నారం మహేంద్ర సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సింగరావు మాట్లాడుతూ జన్నారంలోని రామాలయం నుంచి భాజా



భజంత్రీలతో బస్టాండ్ వరకు వెదురు బుట్టలను చేతిలో పట్టుకొని ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ ర్యాలీలో మహిళలు, పురుషులు, యువకులు పాల్గొనాలని కోరారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో జెండాను ఆవిష్కరించి అక్కడి నుంచి మహేంద్ర సంఘం భవనంకు చేరుకొని అక్కడ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చే మొక్కలు నాటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం సమావేశం జరుగుతుందని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న మహేంద్ర బంధువులంతా విధిగా హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోడి జుట్టు రాజన్న, కోశాధికారి పిల్లి మల్లయ్య, మేదర యువజన సంఘం మండల అధ్యక్షులు సంద కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలువేరి సుధీర్ కుమార్, మహేంద్ర సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి పోతు సురేష్, మధిర సతీష్ లు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 16 సెప్టెంబర్ 2025

## 29వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో స్థానిక చిన్నారులకు పలు విభాగాల్లో బహుమతులు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి సంస్థకు చెందిన ఠాగూర్ స్టేడియంలో జూల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ తీసుకుంటున్న ప్లేయర్స్ కి హైదరాబాద్ పట్టణం బొమ్మక్ బాలయ్య గార్డెన్ లో




ఆదివారం 14 వ తారీకు జరిగిన విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఉ ఇండియా వారు నిర్వహించిన 29వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ వి.ఎస్.కాయ్ కప్ 2025 పోటీల్లో బహుమతులను అందుకున్నారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ కి చెందిన కరాటే ప్లేయర్స్ కటాస్, కుమితే విభాగాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు, తస్విక , అశ్విత్ , డి సహస్ర , యశ్వంత్ ,ప్రహర్షిని ,దీక్షిత, సమ్ వేద్య, వి. సహస్ర, వందన, మనీష్ లు పలు విభాగాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించగా




కప్ నీ కైవసం చేసుకున్నారు, గ్రీన్ బెల్ట్ కి ప్రమోట్ అయినా అశ్విత్ ని కాంగ్రెస్ పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు, ఇంతటి ఘన విజయాన్ని సాధించినటువంటి కరాటే ప్లేయర్స్ కోచ్ జూల శ్రీనివాస్ నీ నిర్వాహకుడు సీనియర్ గ్రాండ్ మాస్టర్ మల్లికార్జున్ మాస్టర్, ఇతర కోచులు ఘనంగా సత్కరించారు, ఇలా విద్యార్థిని విద్యార్థులను ఠాగూర్ స్టేడియం గ్రౌండ్లో కోచింగ్ ఇవ్వడానికి ఎన్నో ఇతర గేములు ఆడుకోవడానికి ఈ యొక్క మంచి అవకాశాన్ని కలిగించినటువంటి సింగరేణి వారికి జూల శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆన్లైన్ మోసాలు కు బలి కావొద్దు-షి టీమ్

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల షీ టీమ్ ఇంచార్జి ఉషా రాణి ఆధ్వర్యంలో ముత్యంపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం సభ్యులు మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని కోరారు. వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు



బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి, సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్,ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు శ్రవణ్, జ్యోతి, శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో మంటలు.. తృట్టిలో తప్పిన పెను ప్రమాదం

**ఇచ్చోడ సూర్య మేజర్ న్యూస్:**

ఆర్టీసీ బస్సులు ఒకేసారి మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులను బస్సు నుండి దింపివేయడంతో పెను ప్రమాదమే తప్పింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సోమవారం ఉదయం ఆదిలాబాద్ నుండి నిజాంబాద్ వెళ్తున్న క్రమంలో ఇచ్చోడ మందం దాటిన తరువాత రెండు కిలో మీటర్ దూరం లో గల బాలికల గురుకుల పాఠశాల వద్ద బస్సులో నుండి ఒకేసారి పొగలు రావడం తో పాటు మంటలు చెలరేగాయి. ఆర్టీసీ బస్సులో దాదాపు 40 మంది ప్రయాణికులు ఉన్నారు. పొగలు, మంటలు చూసి వెంటనే డ్రైవర్ బస్ ను ఆపివేయడంతో ప్రయాణికులు బి దిగ్గరు.అటువైపుగా వెళుతున్న మినరల్ వాటర్ ఆటోను ఆపి నీటితో మంటలు అదుపు చేయడానికి కొందరు ప్రయత్నించిన కూడా మంటలు అదుపులోకి రాకపోవడంతో ఫైర్ స్టేషన్ సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి హుటాహుటిగా చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అతికిలోకి తీసుకొచ్చారు. పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పిలుసుకున్నారు. బాస్ లను కండీషన్ గా ఎప్పటి కప్పుడు చూడాలని ప్రయాణికులు వాపోయారు.

## ఖానాపూర్ డబుల్ బెడ్ రూమ్ సమస్యను పరిష్కారం చేయాలని కలెక్టర్ కు వినతి

### -త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్

**ఖానాపూర్ టౌన్, సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ లోని కొమరం భీమ్ చౌరస్తా దగ్గర లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని,వెంటనే ఈ సమస్య ను పరిష్కారం చేయాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, బహుజన కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్)న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పసుపుల



వెంకన్న లు మాట్లాడినారు. పేదల కోసం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ లను పేదలకు ఇవ్వకుండా, ధనవంతులకు కేటాయించడంలో ఆంతర్యమేమిటని అన్నారు. అనేకసార్లు కలెక్టర్ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని హామీ లిస్తూ, అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ గారు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ సర్వే పూర్తి అయిందని ,ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్లు, తోట రాధా, గౌస్, మజీద్ ఖాన్, సయ్యద్ షాదుల్లా, ఆత్రం కమల, ఓర్సు లక్ష్మి, తాళ్ల రుక్మ తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను కలిసిన టి డబ్ల్యూ జె ఎఫ్. జర్నలిస్టులు

**కాగజ్నగర్, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పాలనాదికారి కార్యాలయంలో సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ తరపున కలెక్టర్ ను కలిసి ఆయనను శాలువాతో సన్మానించి, పూల బొకేని అందించి, ఆయనతో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం జర్నలిస్టులకు కల్పించే రాయితీలను, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను, హెల్త్ కార్డులను, ఇళ్ల స్థలాల పట్టాలను, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ కల్పించాలని అలాగే ప్రతి మండలంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించాలని



వినతిపత్రాన్ని అందించారు.సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంకటేష్ ధోత్రే జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి సంపత్ కుమార్‌ను కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్. జిల్లా అధ్యక్షులు వడ్నాల వెంకన్న, కార్యదర్శి వంగరి ప్రవీణ్, కోశాధికారి అన్నబోయిన రాజు, ఉపాధ్యక్షులు మోహన్, ఫయాజ్, అర్షద్ ఆలీ, జాయింట్ సెక్రటరీలు తాజ్ ఖాన్, కదారి శ్రీనివాస్, ఇంద్రసేన్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు. మెహ్రాజ్ హుస్సేన్, యు. నగేష్, జాతీయ కౌన్సిల్ మెంబర్ ఈర్ల సునీల్, జిల్లా లోని పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**కాగజ్నగర్, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్:**

ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మాస్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో (బాయ్స్) ఈ రోజు ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా మాస్ ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు బాదం మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా పరిషత్ హై స్కూల్ భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్త భవన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు తమ తల్లి పేరిట ఒక్క మొక్కను నాటి ఆ మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏల్పుల రాజేందర్, ఎంపీడీఓ కోట ప్రసాద్, ఎంఈఓ వాసాల ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు ఆత్రం ప్రమీల, పాఠశాల అధ్యాపకులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## వికలాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలి: కల్లేపెల్లి ప్రేమ్ రాజ్

**గుడిహత్నూర్ సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వికలాంగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి ప్రేమ్ రాజ్ అన్నారు.సోమవారం విహెచ్ప్స్ఎస్ మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగుల తో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వికలాంగుల పోరాట హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు కళ్లేపెల్లి ప్రేమ్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు 4 వేల రూపాయల పెన్షన్ ను 6 వేల కు పెంచుతామని మరియు వితంతు మహిళలకు వృద్ధులకు 2 వేల 16 రూపాయల నుండి 4 వేల 16 రూపాయలకు పెంచుతామని అధికారంలో వచ్చి 22 నెలలు అవుతున్న పెన్షన్ పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు మోసం చేయడమే కాకుండా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళ గీత కార్మికులకు బీడీ కార్మికులకు మోసపూరిత హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పెన్షన్ పెంపు మాట మర్చిపోయారని అన్నారు. ఇప్పటికే వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలన్నారు.అర్హులైన ప్రతి వికలాంగుడికి వికలాంగుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు.ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి పెన్షన్లను పెంచి మాట నిలబెట్టుకోవాలన్నారు.లేదంటే కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదన్నారు.అనంతరం తాహసిల్దార్ కవిత రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరక మోహన్, రవికిషోర్,పంచపూల, రాజమ్మ, దీపాలి ,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అటవీ పరిధిలోని ఇసుకను తీసుకునేందుకు అనుమతించాలి

**సారంగాపూర్, సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అటవీ పరిధిలోని ఇసుకను, మొరంను, తీసుకునేందుకు అనుమతి అందించాలని కోరుతూ మండలంలోని లింగాపూర్, లింగాపూర్ తండా, పెండల్ దారి,ఇప్ప చెల్మా, పొట్య, రామ్ సింగ్ తండా, దుప్య తాండ, తదితర గ్రామాలకు చెందిన ప్రజలు సోమవారం రోజు సారంగాపూర్ తహసిల్దార్ సంధ్యారాణి కి వినతి పత్రం అందజేశారు. నిరుపేదలైన తమకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు అవసరమైన మొరం, ఇసుక, బెటు, అటవీ పరిధిలో నుండి తీసుకునేందుకు అనుమతించాలని, తమ వద్ద ఉన్న పాత కలపకు అనుమతి అందించేందుకు, అటవీ అధికారులు కాలయాపన చేస్తున్నారని, అటవీ అధికారులతో మాట్లాడి తమకు అనుమతిని ఇప్పించాలని కోరుతూ ఆయా గ్రామాలకు ప్రజలు తహసిల్దార్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నారాయణ,వివిధ గ్రామాలకు చెందిన నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల సాధనకై నిరంతర పోరాటం - టీడబ్ల్యూజేఎఫ్



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్.**

జర్నలిస్టుల సమస్యల సాధనకై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాటం చేస్తుందని ముఖ్య అతిథిగా విచ్చేసిన మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, ఉపాధ్యక్షులు కమేర వెంకటస్వామి అన్నారు.సోమవారం ఆసిఫాబాద్ జిల్లా సంఘం కమిటీ ఆద్వార్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఆదేశాలతో టి.డబ్ల్యూ. జే.ఎఫ్ ఆసిఫాబాద్ జిల్లా కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను శాలువతో సన్మానించారు. జర్నలిస్టులకు సంబంధించిన అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ,వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల కు వివరించాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలో సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మిట్టపల్లి మధు మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తొలి కార్యవర్గ సమావేశం విజయవంతంగా జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు వొడ్నాల వెంకన్న మాట్లాడుతూ, జర్నలిస్టుల న్యాయమైన హక్కులు, డిమాండ్ల సాధనకు నిర్దిష్ట కార్యాచరణతో సమిష్టిగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారదులుగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రధాన సమస్యలైన జర్నలిస్టుల జీవిత భీమా, వైద్యం సదుపాయం, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య పొందేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేలా సంఘం కృషి చేస్తుందని అన్నారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు భీమా సౌకర్యం కల్పించేందుకు, ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత వైద్యం, విద్యా



సేవలను కల్పించేందుకు సంఘం కార్యచరణ రూపొందించి ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు.

### విజయవంతంగా సభ్యత నమోదు.

జిల్లా కేంద్రంలో చేపట్టిన టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతమైంది. సంఘం యొక్క ఉద్యమ స్పూర్తిగా ఆకర్షితులై వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని తీసుకున్నారు. అది కొద్ది రోజుల్లోనే జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో సభ్యత నమోదు చేసుకొని జిల్లాలో ఒక బలమైన యూనియన్ గా, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘంగా గుర్తింపు పొందుతామని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వొడ్నాల వెంకన్న తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి పి ఆర్ ఓ సంపత్ కుమార్ ను కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి. డబ్లూ. జే.ఎఫ్. జిల్లా కార్యదర్శి వంగరి ప్రవీణ్, కోశాధికారి అన్నబోయిన రాజు, ఉపాధ్యక్షులు తెలివార్. మోహన్, ఫయాజ్, అర్షద్ ఆలీ, జాయింట్ సెక్రటరీలు తాజ్ ఖాన్, కడారి శ్రీనివాస్, ఇంద్రసేన్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు.మెహ్రాజ్ హుస్సేన్, యు.నగేష్, జాతీయ కౌన్సిల్ మెంబర్ ఈర్ల సునీల్ మరియు జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లాలోని పాత్రికేయ మిత్రులు రవీంద్ర చారి, జాడి. వెంకటేష్, బైరగాని.సతీష్ గౌడ్, జాడి.కిషోర్, గాదె. సురేష్, వెలుపల.ప్రదీప్, తర్మని.మహేందర్ మరియు జిల్లాలోని పాత్రికేయ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాలను సరి పోల్చండి

### - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాలను సరి పోల్చాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల




అధికారులు- కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఇతర అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాల సరి పోల్చడంలో రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకుని పరిశీలించాలని తెలిపారు. ఆయా జాబితాలలో ఉన్న ఓటర్ల వివరాలను సరి చూడాలని, నూతనంగా నియమించబడిన బూత్ స్థాయి అధికారులకు తగు శిక్షణ అందించాలని తెలిపారు.




ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలోని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు పోలింగ్ కేంద్రాల పరిధిని కేటాయించాలని, ప్రతి సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తన పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సూపర్ వైజర్లకు కేటాయించాలని తెలిపారు. వారాంతంలోగా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలెక్టర్ డాటా మ్యాపింగ్ ప్రక్రియలు పూర్తి చేయాలని, వివరాలను గోప్యంగా ఉంచాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలను సరి పోల్చండి

### - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాలను సరి పోల్చాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఇతర అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002, 2025




సంవత్సరాల ఓటరు జాబితాల సరి పోల్చడంలో రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకుని పరిశీలించాలని తెలిపారు. ఆయా జాబితాలలో ఉన్న ఓటర్ల వివరాలను సరి చూడాలని, నూతనంగా నియమించబడిన బూత్ స్థాయి అధికారులకు తగు శిక్షణ అందించాలని తెలిపారు.




ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలోని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు పోలింగ్ కేంద్రాల పరిధిని కేటాయించాలని, ప్రతి సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తన పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సూపర్ వైజర్లకు కేటాయించాలని తెలిపారు. వారాంతంలోగా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలెక్టర్ డాటా మ్యాపింగ్ ప్రక్రియలు పూర్తి చేయాలని, వివరాలను గోప్యంగా ఉంచాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఫీజు రియింబుర్సుమెంట్

## వెంటనే విడుదల చేయాలి

**ఆదిలాబాద్,సెప్టెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

గత కొన్ని (4)సంవత్సరాల నుండి ప్రభుత్వం ఫీజు రియింబార్స్మెంట్ చెల్లించకుండా కాలయాపన చేస్తున్నందున రేపటి నుండి ప్రైవేట్ల్ డిగ్రీ కళాశాలల్ని బంద్ చేస్తున్నామని విద్యార్థి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్న అధ్యాపకులకి వేతనాలని అప్పు చేసి చెల్లిస్తున్నామని మా బాధల్ని ప్రభుత్వం పట్టించు కోకుండా కాలయాపన చేస్తున్నందున రేపటి నుండి నిర్వధికంగా బంద్ పాటిస్తున్నామని తెలిపారు పేద విద్యార్థులకు వారి భవిష్యత్తు కు శాపంగా మారిందని వెంటనే ఫీజు రియింబార్స్మెంట్ విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తు ను కాపాడాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్ కళాశాల అధ్యాపకులు,వెంకట్రాంరెడ్డి ప్రవీణ్ కుమార్,అడేళ్ల,చంద్రశేఖర్,శివ,బాబారావు, నర్సింగ్, సతీష్, వినాయకరెడ్డి, గణేష్, అనిల్, జక్రయ్య, చిన్నయ్య, కిషోర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



### మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్

## స్వరూప కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ మునిమంద స్వరూప-రమేష్ కుటుంబాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు.ఇటీవల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మునిమంద స్వరూప తండ్రి మాదరబోయిన రాజం ఇటీవల అనారోగ్యం తో మృతిచెందారు. దీంతో సోమవారం రోజున మధ్యాహ్నం ఎంపీ వంశీ కృష్ణ బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మునిమంద రమేష్ నివాసానికి చేరుకుని స్వరూప, కుటుంబీకులను పరామర్శించారు. రాజం మృతికి ఎంపీ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఎంపీ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్బని రాజనర్సు, ఎర్కల శ్రీనివాస్, ఎలిగేటి శ్రీనివాస్, గంధం రాజేందర్,

# జర్నలిస్టులపై అక్రమ కేసులు సహించం

**- సాంబశివరావు పై పెట్టిన కేసులు ఎత్తివేయాలి.**

**- ఆదిలాబాద్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి టీయు డబ్లుజె నిరసన**

**ఆదిలాబాద్ ,సెప్టెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్చార్జి సాంబశివరావు పై పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని టియుడబ్ల్యూజే ఆదిలాబాద్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద




జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు. టీయూడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు..ఖమ్మం జిల్లాలో రైతులు ఎదు ర్కొంటున్న యూరియా కొరత కు సంబంధించి కొనిజర్ల మండల కేంద్రంలో వార్త కవరేజ్ చేస్తున్న టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల బ్యూరో సాంబశివరా వు, వీడియో జర్నలిస్టు, టెక్నీషియన్ పై ఖమ్మం జిల్లా పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడానికి ఆదిలాబాద్ జిల్లా జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించేలా ప్రభుత్వ తీరు కొనసాగుతున్నదని జర్నలిస్టులు ఆరోపించారు. ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను నేరుగా రైతులను అడిగి తెలుసుకుంటున్న విలేకరిపై అతిగా ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఇప్పటికైనా పోలీసులు సాంబశివరావు పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, లేకపోతే దశలవారీగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బేత రమేష్, ప్రధాన కార్యదర్శి రాజు, అదిలాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దత్తాద్రి జర్నలిస్టులు , ప్రేమ్సాగర్, రఘు, మహేందర్ రెడ్డి,సుభాష్, రమేష్, సంతోష్, భూమేష్, కిరణ్, పవన్, శ్రీనివాస్, పిట్ల రాము, పాల్గొన్నారు. అనంతరం జర్నలిస్టులు కలిసి ఆర్డీవో స్రవంతికి వినతిపత్రం అందజేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,సెప్టెంబర్15,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి వెంటనే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి అనంతరం అధికారులతో మాట్లాడిన కలెక్టర్, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్త్ నారి %-% స్వశక్తి పరివార్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలకు రక్తహీనత,



బిపి, థైరాయిడ్, టిబి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నిపుణ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరగనున్న పోషణ్ మా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించి ఎనీమియా ముక్త నిర్మల్ సాధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ వందశాతం హాజరు కావాలన్నదే తమ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చోరికి గురైన 108 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత

**- మొబైల్ ఫోన్ పోయిందా.. సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలి - జిల్లాలో ఇప్పటివరకు 1000 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత - సంతోషం వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు**

**- ఎస్పీ అఖిల్ మహాజన్**









**ఆదిలాబాద్,సెప్టెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని సందర్భంలో మన కు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. తిరిగి వాటిని సంపాదించాలంటే, ఈ సందర్భంలో బాధితులు వెంటనే https://www.ceir.gov.in అనే వెబ్సైట్‌లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గత నెల రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి 108 మొబైల్ ఫోన్‌లను తిరిగి రాబట్టడం జరిగింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 108 మొబైల్ ఫోన్లు (దాదాపు 15 లక్షల విలువ చేసే) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. జిల్లాలో ఇప్పటివరకు 1050 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది.ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజులలో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఫిర్యాదుకు ఎలాంటి మీసేవ సెంటర్లలో చలాన్లు కట్టవలసిన అవసరం లేదని తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు రిపేరింగ్ దుకాణాల యజమానులు మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. ఈ అదిలాబాద్ ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**జిల్లా పోలీసులు ప్రజల రక్షణ భద్రతకై**

# ఎల్లవేళలా ముందుంటారు

**- ప్రతి సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ - 40 మంది ఫిర్యాదుల స్వీకరణ - దూర ప్రాంతాల ప్రజలు సమస్యలపై 8712659973 నంబర్కు వాట్సప్ ద్వారా సంప్రదించవచ్చు - ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్,సెప్టెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పోలీసులు ప్రజల రక్షణ భద్రతకై ఎల్లవేళలా ముందుంటారని ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీకి తెలియజేసి పరిష్కరించాలని కోరుకున్నారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించే జిల్లా ఎస్పీ వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రతి ఒక్క



సమస్యను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 40 ఫిర్యాదుదారులు జిల్లా ఎస్పీకి నేరుగా సమస్యలను తెలియజేశారు. సమస్యలను తెలియజేయలేని వారు, సుదూర ప్రాంతాల వారు నేరుగా వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజల సమస్యలైన, అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన నేరుగా జిల్లా ఎస్పీకి వాట్సఅప్ ద్వారా తెలియజేయవచ్చును. ఈ కార్యక్రమంలో కుటుంబ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నవారు, భూ అక్రమార్కులతో మోసపోయిన వారు, వివిధ పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం లపై జిల్లా ఎస్పీకి ప్రజలు సమస్యలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**బేల,సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :** విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ కృషి చేస్తుందనీ ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నిఖిల్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పృథ్వీరాజ్,మాడవార్ హరీష్ రెడ్డి,రేసు మనోజ్ రెడ్డి, నార్లవార్ అజయ్, రేసు శివ రెడ్డి,జతిన్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు వైద్యం పేరిట ప్రజలను మోసం చేస్తే చర్యలు తప్పవు

**- డీఎస్పీ జీవన్ రెడ్డి - నాటు వైద్య చికిత్స చేసిన బాబా అరెస్టు, రిమాండ్**

**- నాటు వైద్యం చేసే బాబాలను,మంత్ర గాళ్లను ప్రజలు విశ్వసించ వద్దు**

**బోథ్, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్:** నాటు వైద్యం పేరుతో ప్రజలను మోసం చేసేవారిని పోలీసు యంత్రాంగం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళకు మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న సందర్భంలో, ఇతరులు చెప్పిన మాటలు విని బోథ్ మండలం గొల్లాపూర్ లోని చందర్ సింగ్ స్వామి ని సంప్రదించారు. ఆయన నాటు వైద్యం చేసి బాధితురాలికి నయం చేస్తానని నమ్మబలికి, బాధితురాలికి మోకాలి నొప్పులు నయం చేయకపోగా నాటు వైద్యం పేరుతో, బాధితురాలిని ఇద్దరు మనుషుల సహాయంతో పట్టుకొని నడుము భాగంలో కాలితో తన్ని నడుము ను గాయపరిచి, నడుము భాగంలో ఉండేటువంటి ఎల్ 2,ఎల్4,ఎల్5 గాయాలు చేసారు. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బోథ్ పోలీస్ స్టేషన్ నందు 5 గురి పై కేసు నమోదు చేసి బాబా చందర్ సింగ్ స్వామిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఆదిలాబాద్ డిఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనకు సహకరించిన పెందూరి మనోహర్, సోయం సతీష్ కుమార్ లపై, మరో ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఘటన నందు బాధితురాని వద్ద నుండి 20,000 ఆన్లైన్ ద్వారా మరియు ఒక లక్ష 50 వేల రూపాయలను చేసిన పూజలలో పూజా సామాగ్రి పేరుతో వసూలు చేసి మోసం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు నాటు వైద్యాన్ని చేసే బాబాలను, మంత్రగాళ్లను నమ్మకుండా ప్రభుత్వం ద్వారా డిగ్రీ పొందినటువంటి వైద్యులను సంప్రదించాలని సూచించారు. నాటు వైద్యం ద్వారా వారి ఇబ్బందులు వ్యాధులు నయం కాకపోగా పెరిగే అవకాశాలు ఉన్నాయని సూచించారు. నాటు వైద్యం పేరుతో ప్రజలను మోసం చేసే వారిని జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలతో చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ ఘటనలో మహిళను ఆసుపత్రి నందు చూపించగా దాదాపు 24 లక్షల రూపాయలను ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com

మంగళవారం 16 సెప్టెంబర్ 2025

### మంత్రి వివేక్ కి కృతజ్ఞతలు ఉద్యోగుల

## జేఏసి చైర్మన్ గడియారం శ్రీహరి

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి,ఇటీవల రాష్ట్ర



ప్రభుత్వం తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.వందే భారత్ రైలుకు మంచిర్యాలలో హాల్ట్ అయ్యేట్లు కృషి చేసినందుకు టీజీజేఏసీ తరపున జే ఏ సి చైర్మన్ గడియారం శ్రీహరి మంత్రి కి మొక్క బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీజేఏసీ కో చైర్మన్ పొన్న మల్లయ్య,పబ్లిసిటీ సెక్రటరీ జాడి రామ్ కుమార్,కార్యదర్శి తంగళ్లపల్లి తిరుపతి, టీఎన్జీవోస్ యూనియన్ బెల్లంపల్లి అధ్యక్షుడు వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రాజు, సురేందర్,యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

### భైంసా మున్సిపల్ కార్మికుల నుండి

## డబ్బులు తీసుకున్న వారిని శిక్షించాలి

**భైంసా టౌన్,సెప్టెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మున్సిపాలిటిలో పని చేసే కార్మికుల వద్ద నుండి జీతాలు పెంచుతామని డబ్బులు తీసుకున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని





నిర్మల్ జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ విక్రం భైంసా సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందించారు.అంతేగాకుండా ప్రతి పనికి సామాన్య ప్రజల నుండి లంచం రూపంలో దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు.వెంటనే దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.

### వితంతు,వృద్ధుల,వికలాంగుల

## పింఛన్లను ప్రభుత్వం వెంటనే పెంచాలి

**భైంసా టౌన్,సెప్టెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ఎన్నికలలో ప్రకటించిన విధంగా వితంతు వృద్ధుల వికలాంగుల పింఛన్లను వెంటనే పెంచాలని జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు 3 అంశాలతో మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. 1).వికలాంగుల పింఛను రూ 6000 పెంచాలి. 2).వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత,గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ 4000 పెన్షన్ పెంచాలి. 3).ఇప్పటికే నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలి. తెలంగాణ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ 4000 నుండి రూ 6000/- పెంచుతామని, అలాగే వృద్ధులు వితంతువులు, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 2000/-నుండి రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు.ఇది ఘోరమైన మోసం. అంగవైకల్యం, నిస్సహాయ స్థితి, నిరాదరణ వల్ల ఇప్పటికే ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. పక్క రాష్ట్ర మైన ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి, సరైన సమయానికి పెన్షన్ ఇస్తున్నారు. తెలంగాణ లో పెన్షన్ పెరగక పోవడం వల్ల పెన్షన్ దారులు అన్యాయానికి గురవుతున్నారు. కాబట్టి వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు బురుగుల రాజు, భోజరెడ్డి, నర్సారెడ్డి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు నందు, సంజు తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ భూమిని అక్రమించుకున్న

## ఏకనాథ్ మహారాజ్ పట్టాను రద్దు చేయాలి

**గుడిహత్నూర్ సెప్టెంబర్ 15 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని ఉమ్రి గ్రామ పరిధిలోని గల రామ్ మందిర్ పది ఎకరాల ఆలయ భూమిని అక్రమంగా ఆక్రమించుకుని తన పేరు మీద పట్టా చేయించుకున్నా ఏక్ నాథ్ మహారాజ్ పట్టాను వేంటనే రద్దు చేసి శ్రీరామ మందిర ఆలయ కార్యనిర్వాహక కమిటీ పేరు మీద చేయాలని కమిటీ సభ్యులు సొమవారం తాహసిల్దార్ కవిత రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ



సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని ఉమ్రి గ్రామ పరిధిలో 200 సంవత్సరాల క్రితం నుంచి అటవీ ప్రాంతంలో రామ మందిరం ,బాలాజీ మందిరం, దత్త మందిరం కొలువు దీరి ఉన్నాయని అన్నారు.ఉమ్రి రెవిన్యూ శివారులో సర్వే నంబర్26/69/3/1 లో 5 ఎకరాల భూమి మరియు రేండ్లబోరి రెవిన్యూ శివారులో సర్వే నంబర్ 6/ఛ లో 5 ఎకరాల భూమిని మొత్తం 10 ఎకరాల భూమిని ఆక్రమించుకోన్ని మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ జిల్లా ఉమ్రాజ్ గ్రామానికి చెందిన ఏకనాథ్ మహారాజ్ తన పేరు మీద పట్టా చేయించుకున్నారు అని అన్నారు. అక్రమంగా అక్రమించుకున్న భూమి పట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు.ఆ పట్టాను చేయడానికి సహకరించిన జాదవ్ విజయ్ మాజీ సర్పంచ్ (శాంతపూర్),గోవింద్ ముండే (కొల్హారి), త్రియంబక్ ముండే (ముత్నూర్ )లపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆలయ పట్టాలపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలన్నారు.

### ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించే

## టార్గెట్ కమిటీ ఏరియాలో పర్యటన

**మందమర్రి, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

2026-27 ఆర్థిక సంవత్సరానికి మందమర్రి ఏరియా గనుల ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించేందుకు మందమర్రి ఏరియాలో టార్గెట్ కమిటీ పర్యటించారు. ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2026 నుండి మార్చి 2027 వరకు మందమర్రి లోని వివిధ గనులు సాదించవలసిన బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపు లక్ష్యాలను కార్పొరేట్ టార్గెట్ కమిటీ నిర్ణయిస్తుంది. సోమవారం ఏరియాలోని జిఎం కార్యాలయంలోని సమావేశ గది నందు కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్, జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జనరల్ మేనేజర్ కార్పొరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో




నిర్దేశించిన లక్ష్యాలను, బొగ్గు నాణ్యతను ఉత్పత్తి సాదించేందుకు అవసరమయ్యే యంత్రాలు, పని స్థలాలు, పరికరాలు, కావలసిన స్పేర్ పార్ట్ ల గురించి కూడా కమిటీ సభ్యులు కుణ్ణంగా చర్చించారు. అదేవిదంగా బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ, దాని కోసం ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం మొదలగు అంశాల పై చర్చించారు. జనరల్ మేనేజర్ కార్పొరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ ఎ మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే వచ్చే ఏడాది కూడా మందమర్రి ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఉన్న భూగర్భ ఉపరితల గనులు తమ ఉత్పత్తి లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధిస్తాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ సాయి బాబు, జనరల్ మేనేజర్ ఉపరితల గనులు సూర్యనారాయణ రాజు, జనరల్ మేనేజర్ భూగర్భగనులు రఘురాంరెడ్డి, జిఎం మార్కెటింగ్ టి శ్రీనివాస్, ఎస్.ఓ టు జిఎం విజయప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఎస్.ఈ ఐఈడి కిరణ్ కుమార్, ఎస్.ఈ సివిల్ రాము, కార్పొరేట్ టార్గెట్ కమిటీ సభ్యులు, డిప్యూటీ జనరల్ మేనేజర్ లు, ప్రాజెక్ట్స్ గ్రూపు గనుల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాడి వెంకటి కి కన్నీటి వీడ్కోలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్:**

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం లోని గడియాభంధ్ జిల్లా లోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్ట్ పార్టీ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడు జాడి వెంకటి మృత దేహం ఆదివారం సాయంత్రం బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామం స్వాగత తోరణం వద్దకు అంబులెన్స్ లో మృత దేహం రాగానే ప్రజాసంఘాల నాయకులు, కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీ ల నాయకులు జాడి వెంకటి అమరహే అంటూ, పెద్దఎత్తున నినాదాలు చేశారు. గ్రామ కూడలి నుంచి ప్రారంభమైన అంతిమ యాత్ర యాత్ర రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు, మాజీ నక్సలైట్లు, గ్రామ ప్రజలు 100 అడుగుల ఎర్ర జెండా పట్టుకొని అంతిమ యాత్రలో పాల్గొన్నారు. విప్లవ పాటలతో, కాగార్ ఆపరేషన్ని నిలిపివేయాలి. దండకారణ్యంలో పారామిలటరీ బలగాల క్యాంపులు ఎత్తివేయాలంటూ చేసిన నినాదాలతో గ్రామం మారుమోగింది. ఎర్ర జెండాలు పట్టుకొని వందలాది మంది ర్యాలీలో పాల్గొనడంతో చెంద్రవెల్లి గ్రామం ఎరుపెక్కింది.గరియాబంధ్ ఎన్ కౌంటర్ బూటకం.మావోయిస్ట్ నేతలను పట్టుకుని విషమిచ్చి, చిత్ర హింసలు పెట్టి కాల్చి చంపారు

### ఛత్తీస్ ఘడ్‌లో పారామిలటరీ బలగాలు చేస్తున్నవి ఎన్ కౌంటర్‌లు కావు, మోదీ,అమిత్ షాలు చేయిస్తున్న హత్యలు

### - కగార్ ఆపరేషన్ నిలిపి వేయాలి -

### మావోయిస్ట్ పార్టీ తో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి

### - ప్రజా సంఘాల రాష్ట్ర నాయకుల డిమాండ్

చత్తీస్గడ్ రాష్ట్రంలోని గరియా బంద్ జిల్లాలోని అడవి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ బూటకమని మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులను ప్రాణంతో కేంద్ర పారామిలటరీ బలగాలు పట్టుకొని విషం ఇచ్చి చిత్ర హింసలు పెట్టి కాల్చి చంపారని ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు ఆరోపించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత జాడి వెంకటి అంతిమ యాత్ర లో అమర వీరుల బంధుమిత్రుల కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ కుమారీ, రాష్ట్ర కార్యదర్శి శాంతక్క, తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదన కుమారస్వామి, రైతు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముదిమడుగుల మల్లయ్య, విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాలసాని రాజయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్, రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట స్వామి, బొల్లం పూర్ణిమ లు, సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ చాంద్ పాషా లు మాట్లాడారు. గరియాభంద్ ఎన్కౌంటర్ పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. దేశంలోని అటవీ సంపదను, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు దండకారణ్యంలో గిరిజనుల పక్షాన పోరాడుతున్న మావోయిస్టు పార్టీ నక్సలైట్ల ను 2026 మార్చి 31 నాటికి అంతం చేస్తామని ప్రకటించడం పగటి కలగా వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దండకారణ్యం నుంచి పారా మిలటరీ బలగాల క్యాంపు లను ఎత్తివేసి మావోయిస్ట్ పార్టీతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ మత్త మారి సూరిబాబు, మాజీ జెడ్పీ టీ సీ కార్కూరి రామచందర్, టీపీసీసీ నాయకులు చిలుముల శంకర్, నాతరరి స్వామి, ప్రజా కళా మండలి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆడెపు సమ్మయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కొమ్మెర లక్ష్మణ్, సీపీఐ జిల్లా సెక్రెటరీ రామడుగు లక్ష్మణ్,టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ టి. మణిరాంసింగ్, ఏఐటీయూసీ జిల్లా సెక్రెటరీ మేకల దాసు, తదితరులు పాల్గొన్నారు.



## దొత్తి వాగుపై వంతెన నిర్మించండి

# -ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కి వినతిపత్రం

పెంబి, సెప్టెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్:

పెంబి మండలంలోని మారుమూల గ్రామాలైన గుమ్మేనా, ఎంగ్లాపూర్, రాంనగర్, దొందారి, వస్పెల్లి వంటి 15 గ్రామాలకు ప్రధాన అనుసంధానం అయిన దొత్తి వాగుపై వంతెన ను నిర్మించాలని కోరుతూ ఆ 15 గ్రామాల



ప్రజలు సోమవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు వినతిపత్రం అందజేశారు, దశబ్దాల కాలంగా వారి గ్రామాల పరిస్థితి మారడం లేదని, ప్రభుత్వాలు మారిన ఆయా గ్రామాలకు వెళ్ళడానికి వాగుపై వంతెన లేక అనేక ఏళ్లుగా పారే వాగును దాటుతూ చావుకు ఎదురేళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. మండల కేంద్రానికి రావాలన్న వారి గ్రామాల్లో మౌలిక సౌకర్యాలకు ప్రధానమైన రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు.ఇందులో లింగన్న, పెద్దయ్య, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఫించన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

# తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**మందమర్రి, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల, ఒంటరి మహిళల పింఛన్లు పెంచుతామని మ్యానిఫెస్టోలో మాట ఇచ్చిన రేవంత్ సర్కార్ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విహెచ్పిఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పాల్గొని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని




మండల డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ విహెచ్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టోలో దివ్యాంగుల ఫించన్ 4000 నుండి 6 వేలకు పెంచుతామని, వృద్ధులకు, వితంతువులకు, నేత, చేనేత కార్మికులకు ఒంటరి మహిళలకు ఇస్తున్న రెండు వేల పింఛన్ ను నాలుగు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 20 నెలలు కావస్తున్నా రేవంత్ సర్కార్ హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం మాదిగ, విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రామ్ శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్  మండల అధ్యక్షులు అసంపల్లి శివకుమార్ మాదిగ, పట్టణ అధ్యక్షులు చిలుముల రాజ్ కుమార్ మాదిగ, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షులు రాచర్ల నరేష్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు ఆసంపల్లి అనిల్ కుమార్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి తైదల జంపన్న మాదిగ, మండల కార్యదర్శి అఖిల్ మాదిగ, సీనియర్ నాయకులు అయిందాల సది మాదిగ, రత్నం మొగిలి మాదిగ, వేల్పుల రాజారాం మాదిగ, కాంపెల్లి కుమార్ మాదిగ, రేణిగుంట్ల పోచం మాదిగ, పాలనంది జనార్దన్ మాదిగ, బచ్చలి కిషోర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా రైతుల కోసం కొనసాగుతున్న అన్నదానం ...

**సిర్పూర్ (టి) సూర్య మేజర్ న్యూస్:–** మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం, సహకార కేంద్రాల వద్ద యూరియా కోసం వచ్చిన రైతులకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఉదయం నుండి వచ్చిన రైతులకు సాయంత్రం వరకు సరైన సౌకర్యాలు, తినడానికి సైతం ఇబ్బంది పడుతున్న రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటల ,బెజ్జూర్ ,సిర్పూర్ మండలం వ్యవసాయ కార్యాలయానికి యూరియా కోసం వచ్చిన రైతులకు కోనేరు కొనప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కోనేరు ఫణి , సిర్పూర్ మాజీ సర్పంచ్ సయ్యద్ కీజర్ హుస్సేన్ , పిప్రే ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ తోట మహేష్, మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రం, మాజీ వార్డు సభ్యులు షిండే లాలాజీ, ఇఫ్ఫాత్ హుస్సేన్, నాయకులు కారం నాని, నన్న సాయి, మచ్చ జగదీష్, బోర్కుట్ మోహన్, తిరుపతి పాల్గొన్నారు..

# ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు

**శ్రీరాంపూర్ సెప్టెంబర్ 15 సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ఇన్చార్జి జనరల్ మేనేజర్ కూర్మ రాజేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ డే గా జరుపుకుంటామని తెలియజేసారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, భారతదేశపు ఇంజనీరు, రాజనీతిజ్ఞుడు, మైసూరు సంస్థానానికి 1912 నుండి 1918 దివానుగా పనిచేశారని, 1955లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య కి భారతదేశపు అత్యున్నత పురస్కారమైన భారతరత్న లభించిందని, హైదరాబాదును మూసీ నది వరదల నుంచి రక్షించడానికి పథకాలను రూపొందించారని, భారతదేశానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవ ఎంతో ప్రాముఖ్యమైనదని, హైదరాబాదు నగరాన్ని వరదల నుండి రక్షించడానికి ఒక వ్యవస్థను రూపొందించరని, విశాఖపట్నం రేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడంలో కూడా విరి పాత్ర గొప్పదని, కావేరీ నది పై నిర్మించిన కృష్ణరాజసాగర్ ఆనకట్ట ఆది నుంచి అంతం వరకు విరి పర్యవేక్షణలోనే జరిగిందని, అప్పట్లో కృష్ణరాజసాగర్ ఆనకట్ట ఆసియా ఖండంలోనే అతిపెద్దదని తెలియజేసారు. ఇంజనీర్స్ డే సందర్భంగా ఏరియా వర్క్ షాప్ డీజీఎం రవీందర్ ని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ వెంకటేశ్వర రెడ్డి, ఏజెంట్లు శ్రీధర్, జి. రవి కుమార్, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, ఏరియా డీజీఎం లు రాజన్న, ఆనంద్ కుమార్, రవీందర్, సర్వే అధికారి నర్సింగరావు, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, సి.హెచ్.పి, ఎస్.ఈ చంద్రలింగం, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లాభాల ప్రకటనలో యాజమాన్యం మొండివైఖరి విడనాడాలి

## -లాభాల వాటా చెల్లించాలని

## జీఎం కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా

**మందమర్రి, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

2024 – 25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి, కార్మికులకు 35 శాతం లాభాల వాటాను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం ముందర సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, అలాగే పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్ కు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ




సందర్భంగా యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజు గోపాల్, బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ లాభాల ప్రకటనలో సింగరేణి యాజమాన్యం మొండివైఖరి విడనాడి వెంటనే వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం జూన్ జూలై నెలల్లో చెల్లించాల్సిన లాభాల వాటాను ఆర్థిక సంవత్సరం నుంచి 5 నెలలు గడిచినప్పటికీ నేటికి చెల్లించకపోవడం దుర్మార్గమని అన్నారు. మరో 15 రోజుల్లో దసరా పండుగ ఉన్నందున వెంటనే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించి లాభాల వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 35 శాతం తగ్గకుండా లాభాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లాభాల వాటా చెల్లింపులో గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని, రెండు సంఘాల నిర్లక్ష్యంతోనే యాజమాన్యం లాభాలను ప్రకటించడం లేదని ఆయన మండిపడ్డారు. గుర్తింపు సంఘం స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించినట్టు చెప్పడం కాదని వెంటనే అన్ని సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల సొంతింటి కళ అమలు చేయాలని, పెర్క్స్ పై ఐటి తిరిగి చెల్లించాలని, సెక్యూరిటీ విభాగం లోని ఖాళీలు భర్తీ చేయాలని, క్లరికల్ పరీక్షను నిర్వహించి యాక్టింగ్ ప్యానెల్ లిస్టు ప్రకారం సెప్టెంబర్ మార్చి నెల వరకు ప్రమోషన్లను ఇవ్వాలని, ట్రాన్స్ఫర్ సర్కిల్ సవరించాలని, సేఫ్టీ ట్రైపార్టీ సమావేశాలకు అన్ని యూనియన్ల ను ఆహ్వానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, అన్ని గనుల సెక్రటరీలు, ఆర్గనైజర్లు, పిట్ కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.



# జిఎం కార్యాలయంలో ఇంజనీర్ల దినోత్సవం

**మందమర్రి, సెప్టెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్బంగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఇంజినీర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జనరల్ మేనేజర్ సమావేశం మందిరంలో నిర్వహించిన  కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, జిఎం సిపీపీ మనోహర్ లు పాల్గొని విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ భారతదేశంలోనే అనేక నదులపై ఆనకట్టలు వంతెనలు కట్టి నీటిపారుదల త్రాగునీరు పథకాల ద్వారా జలవనరుల సద్వినియోగానికి అంతర్జాతీయంగా పేరు పొందాడని, సెప్టెంబర్ 15 న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన గౌరవార్థం ఇంజనీర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామని వారు అన్నారు. వారు నిజాయితీ క్రమశిక్షణ గొప్ప వ్యక్తిత్వం స్మరించుకో తగ్గదని ఆయన జయంతిని ఇంజనీర్ గా జరుపుకుంటామని వారు అన్నారు.1861 సెప్టెంబర్ 15న బెంగళూరు దగ్గరలో మద్దెనహళ్లిలో పేద కుటుంబంలో జన్మించిన విశ్వేశ్వరయ్య పూర్వీకులు తెలుగువారు కావడం గొప్ప విషయం అన్నారు. భారత దేశం గర్వించే ఇంజినీర్ అనీ, వారి స్ఫూర్తితో దేశ నిర్మాణంలో అందరూ భాగం కావాలని, ప్రపంచ స్థాయిలో తన ప్లానింగ్ లకు కట్టడాలకు కు గుర్తింపు సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ క్వాలిటీ మజుందార్, జి ఎం అండర్ గ్రౌండ్స్ రఘు రామిరెడ్డి, జనరల్ మేనేజర్ ఓసిపి సూర్యనారాయణరాజు,గనుల డిపార్ట్మెంట్ల ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

